జగన్ పాలన దేశానికే ఆదర్శం


కేఆర్‌పురం ఆస్పత్రి ప్రాంగణం వద్ద ప్రహరీ ప్రారంభోత్సవం చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు


సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

- ఎమ్మెల్యే తెల్లం బాలరాజు
- దొరమామిడిలో గడపగడపకు మన ప్రభుత్వం

బుట్టాయగూడెం : ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూస్తే ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు వెన్నులో వణుకు పుడుతుందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని కేఆర్‌పురంలో సచివాలయ భవనాన్ని, ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలో రూ.48 లక్షలతో నిర్మించిన ప్రహరీని బాలరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పాదయాత్ర, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను సీఎం వైఎస్ జగన్ తూచా తప్పకుండా అమలు చేయడంతో రోజురోజుకూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజా మద్దతు పెరగడంతో చంద్రబాబుకు భయం పట్టుకుందని విమర్శించారు. గతంలో ఇచ్చిన ఒక్కహామీని కూడా అమలు చేయకుండా మళ్లీ ప్రజలను మభ్య పెట్టేందుకు బయల్దేరారని అన్నారు. చంద్రబాబు వంద అబద్ధాలు చెప్తే లోకేష్ వెయ్యి అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. ఆకాశాన్ని సైతం తీసుకువచ్చి చేతిలో పెడతామని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు కొడుకు లోకేష్‌తో పాటు మరో దత్తపుత్రుడు కూడా సెలవుల్లో బయల్దేరి కేవలం జగన్‌ను తిట్టడానికే వస్తున్నారని విమర్శించారు. ఆయనకు ప్యాకేజీ స్టార్‌గా కూడా పేరుందని అన్నారు. కరోనా సమయంలో ప్రజలను కనీసం పట్టించుకోని నాయకులు ఓట్ల కోసం మళ్లీ ఊళ్లకు వస్తున్నారని ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన నాటి నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్‌నే ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. సర్పంచ్ ఉయికే బొజ్జి ఆధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం రమణ, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, సొసైటీ అధ్యక్షులు కొవ్వాసి నారాయణ, ఎంపీటీసీ గాలి దుర్గారావు, కోఆప్షన్ సభ్యులు షేక్ సయ్యద్ బాజీ, మండల సచివాలయాల కన్వీనర్ తెల్లం సింహాచలం, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ రమాదేవి, డీఈ శ్రీనివాస్, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారంజక పాలన జగన్‌కే సాధ్యం

బుట్టాయగూడెం : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని దొరమామిడిలో సచివాలయం పరిధిలోని గ్రామాల్లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలరాజు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా, పారదర్శకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు నిదర్శనం అన్నారు. పార్టీలకు, రాజకీయాలకు, ప్రాంతాలకు, కులాలకు, మతాలకు సంబంధం లేకుండా ప్రజా సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్ చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని తెలిపారు. అమ్మఒడి , విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాల అమలులో మన రాష్ట్రానికి దేశంలోనే గుర్తింపు వచ్చిందన్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రం వద్ద వెలుగు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన్ ధన్ వికాస్ సూక్ష్మ అటవీ ఉత్పత్తుల కేంద్రాన్ని ఎమ్మెల్యే బాలరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్లం రాముడు, పార్టీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపిపి కారం శాంతి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, నాయకులు చింతలపూడి వెంకట నారాయణ, సోయం వెంకటరామయ్య, సర్పంచ్ కుంజా దుర్గమ్మ, తహసీల్దార్ ఎస్. శారా శాంతి, వెలుగు ఏపీడీ ఎం. నాగేశ్వరరావు, ఏపీఎం పద్మావతి, సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

గ్రామ సభలో ఆధారాల సేకరణ

కుకునూరు : పోలవరం ప్రాజెక్టు 41.15 కాంటూరు పరిధిలో ముంపునకు గురవుతున్న కుక్కునూరు ఏ బ్లాక్‌కు సంబంధించి ఆర్‌అండ్ఆర్ ఇంటి పరిహారపు జాబితాలో మిస్సయిన పేర్లకు సంబంధించి శనివారం అధికారులు ఆధారాలు సేకరించారు. జాబితాలో పలువురి పేర్లు మిస్ అవ్వడంతో వారి ఆధారాల ప్రకారం మరల జాబితాను సిద్ధం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ గ్రామసభలో ఎస్‌డీసీ సిబ్బంది కుక్కునూరు వీఆర్‌వో ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు


ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

కొయ్యలగూడెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో ప్రవేశపెట్టిన విప్లవాత్మక మార్పులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రాణిస్తున్నారని జిల్లావిద్యా వైద్య స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజిమాల రామారావు, ఫుడ్ కమిషన్ సంబర్ గంజిమాల దేవి పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విభాగాల తరపున మండలంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈఓ జలగం సురేష్ బాబు ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాజవరంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కొయ్యలగూడెంలో ఎంపీపీ గంజిమాల రామారావు, ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమాలదేవి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషకాన్ని అందజేశారు.

నూకాలమ్మ ఆలయంలో చండీహోమం


చండీహోమం నిర్వహిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం : నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో చండీహోమం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి దివ్యసన్నిధిలో ప్రతి పౌర్ణమి సాయంత్రం నిర్వహించే చండీహోమంలో భాగంగా వైశాఖ పౌర్ణమిని పురస్కరించుకుని 50వ చండీహోమం శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ(పండు) తెలిపారు. ప్రధానార్చకులు యరమిల్లి మనోజ్ శర్మ ముందుగా ఆలయ మండపంలో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, మంటపారాధన, అమ్మవారికి షోడశోపచారాలతో పూజను నిర్వహించారు. అనంతరం ఉభయదారులు చిన్ని రామ సత్యనారాయణ, జయలక్ష్మి, దొమ్మేటి లక్ష్మీజనార్ధనరావు, కుసుమ కుమారి (కొమ్ముగుడేం), తడికమళ్ళ దుర్గారావు, నాగజ్యోతి, డాక్టర్ భద్రి వీరశేఖర్, లక్ష్మీదేవి (నల్లజర్ల) నడిపల్లి జ్యోతి, వంశీ కృష్ణ, జన్ను పవన్ కుమార్, హైమావతి, యడవెల్లి పద్మజ (టీపీజీ) దంపతులచే యాగశాలలో శాస్త్రోక్తంగా చండీహోమం జరిపారు. హరే శ్రీనివాస శ్రీఅభయాంజనేయ కోలాట భజన బృందం కోలాటం నిర్వహించగా, శ్రీనూకాంబికా మహిళా భక్త సేవా సమితి పాలపొంగళ్లు నిర్వహించారు.

అన్నసమారాధన

పెదవేగి : పెదవేగిలోని కాలభైరవీ అమ్మవారి ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని శనివారం అన్నసమారాధన నిర్వహించారు. పెదవేగితోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయకమిటీ గౌరవాధ్యక్షుడు రాజులపాటి బాపనయ్య, చైర్మన్ తాతా శారద. కమిటీసభ్యులు పొన్నూరు శంకర్ గౌడ్, తాతా నాగేశ్వరరావు, బాలిన శ్రీనివాసరావు, సింహాద్రి ఖాసులు, మరీదు మహేష్, మట్టా సుబ్బారావు, పలివెల సత్యనారాయణ తదితరులు అన్నసమారాధన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ. లక్ష విరాళం


దాతకు విరాళం బాండ్ పత్రాన్ని అందిస్తున్న ఆలయ ఏఈఓ

ద్వారకాతిరుమల : శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఆచంట మండలం వల్లూరుకు చెందిన దేవల్ల నాగ వెంకట కుమార్ శనివారం రూ. 1,00,001 విరాళంగా అందజేశారు. ముందుగా ఆయన కుటుంబ సభ్యులతో కలసి స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమచేశారు. దాతకు ఆలయ ఏఈఓ పి.నటరాజారావు విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

పేదలకు పట్టాలు ఇవ్వాలని విన్నపం


ప్రభుత్వ పోరంబోకు భూమి విషయంపై చర్చిస్తున్న అధికారులు, సర్పంచ్ రవిబాబు

లింగపాలెం : కలరాయునగూడెం ప్రభుత్వ పోరంబోకు భూమిని శనివారం తహసీల్దార్ మురళీకృష్ణ, ఫారెస్ట్ డీఆర్‌వో రామలింగాచార్యులు, డీఏఓఎస్ వరహాలరాజు, ధర్మాజీగూడెం ఎస్సై చెన్నారావు పరిశీలించారు. ఈమేరకు వైఎస్సార్‌సీపీ నాయులు, కలరాయునగూడెం సర్పంచ్ చలగుళ్ల రవిబాబు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత మునునూరి వెంకటేశ్వరరావు, మండల సచివాలయ ఇన్‌చార్జి అన్నపనేని శాంతరావు అధికారులను కలిసి గత కొన్నేళ్లగా సాగుచేసుకొని జీవిస్తున్న పేదలకు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈసమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లతామని అధికారులు తెలిపారు. అనంతరం సర్పంచ్ రవిబాబు, వెంకటేశ్వరరావు, శాంతరావు, సాగుదారులు విలేకర్లతో మాట్లాడారు. కలరాయునగూడెం గ్రామంలో ఆర్ఎస్ నెం.269లో 1,290 ఎకరాల భూమి గతంలో ఎస్టేట్ భూమిగా, ప్రస్తుతం ప్రభుత్వ పోరంబోకు భూమిగా ప్రభుత్వ రికార్డుల్లో నమోదై ఉందన్నారు. ఈభూమిలో గత నాల్గు తరాలుగా గ్రామానికి చెందిన ఎటువంటి భూమి ఆధారంలేని నిరుపేదలు సుమారు 500 మంది వర్షాధార పంటలు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఈతరుణంలో ఫారెస్ట్ అధికారులు ఆ పంటలను ధ్వంసం చేస్తూ వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈభూమిని ఆక్రమణ చేసుకొన్న గుత్తా సత్యన్నారాయణ అనే వ్యక్తి గతంలో భోగస్ పత్రాలు సృష్టించి మోసపూరితంగా భూమిని కాజేయాలని చూడగా అప్పటి అధికారులు అరికట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇది కోర్టులో ఉందని తెలిపారు. ఈభూమిని పూర్వం నుంచి సాగుచేసుకొని జీవనం సాగుస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని సర్పంచ్ రవిబాబు , వెంకటేశ్వరరావు పేదలు అధికారులను కోరారు.

అక్క చెల్లెమ్మల ఆర్థికాభివృద్ధికి కృషి


తాడిచర్లలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే వనమట్ల ఎలీజా

కామవరపుకోట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మకు అండగా, విద్యార్థులకు మేనమామగా నిలిచాడని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలో తాడిచర్ల గ్రామ పంచాయతీలో వర్షంలో సైతం తడుస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి లబ్ధిదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నూరు శాతం నెరవేర్చారన్నారు. రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో డ్వాక్రా సంఘాల ద్వారా సున్న వడ్డీ, స్త్రీ నిధి, ఆసరా పథకాలు ఇచ్చి అక్క చెల్లమ్మలకు అండగా నిలిచారన్నారు, రాష్ట్రంలోని ప్రతి పేదవాడు ఉన్నత చదువులు చదవాలనే ఉద్దేశంతో నాడు నేడుతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి అమ్మ ఒడి, వసతి దీవెన, విద్యా దీవెన పథకాలు అందించి విద్యార్థులకు మేనమామగా నిలిచారని అన్నారు. ప్రభుత్వం అందించిన పథకాలతో గడపగడప కార్యక్రమానికి ప్రజలు నిరాజనాలు పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్లు మిడత రమేష్ బాబు, నానాది సాగర్, నాయకులు, కార్యకర్తలు పండు జగదీష్, డాక్టర్ రామకృష్ణ, ఎంపీటీసీ పోలిమెట్ల ప్రశాంత్, బొట్ల లక్ష్మణ్, ఇమ్మడి రాంబాబు, కే.పండు, మిడత మారయ్య, గుడెల్లి జోజి, మద్ది రామయ్య, డేవిడ్ నాగేంద్ర, గంగరాజు, వెంకటేశ్వరరావు, పవన్, మంగరాజు, యేసు, నాగరాజు, శ్రీను, వంశీ, సతీష్, రాంబాబు, వల్లి, రామకృష్ణ, బూరియ పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం

పెదపాడు: ఈనెల 8 నుంచి జూన్ 11 వరకు విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు పెదపాడు గ్రంథాలయ అధికారి తెలిపారు. వినడం మాట్లాడటం పఠనం, లేఖన నైపుణ్యములను మరింత మెరుగుపర్చేందుకు ఈ శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనే ధ్యేయం



మాట్లాడుతున్న టీఎన్ స్నేహన్

జంగారెడ్డిగూడెం రూరల్ : సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం ప్రభుత్వం గ్రామస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసిందని సచివాయాల శాఖ సామాజిక ప్రవర్తన మార్పు సమాచార విభాగం జిల్లా కోఆర్డినేటర్ టీఎన్ స్నేహన్ తెలిపారు. శనివారం తాడువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టాస్క్ ఫోర్స్ కమిటీపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధానంగా గర్భిణులు, బాలింతలు, యుక్త వయసు బాలల ఆరోగ్యంపై దృష్టి సారించాలని చెప్పారు. బాలికలకు క్రమం తప్పకుండా రక్త శాతం తెలుసుకునే పరీక్షలు జరపాలన్నారు. టాస్క్‌ఫోర్స్ కమిటీ ప్రతి నెలా సమావేశమై సమీక్షించుకుని గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితులు మెరుగు పర్చాలని సూచించారు. వృద్ధులకు ఇంటి వద్దకు వెళ్లి సేవలు అందించే కార్యక్రమాలపై అవగాహన పెంచాలన్నారు. ఐటీడీఏ ప్రాంత డిప్యూటి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజీవ్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాల సాధనకు ఆరోగ్య సిబ్బంది అంకిత భావంతో పని చేయాలన్నారు. అనంతరం స్నేహన్ తాడువాయి గ్రామ సచివాలయం పరిశీలించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ ఎం.సౌజన్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముత్యాలమ్మ విగ్రహాల తొలగింపుపై ఆందోళన


ముత్యాలమ్మ ఆలయం వద్ద స్థానికుల ఆందోళన

జంగారెడ్డిగూడెం రూరల్ : మండలంలోని తాడువాయి పంచాయతీ గొల్లగూడెంలో మరోసారి విగ్రహాల తొలగింపు వివాదం నెలకొంది. ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ఉన్న విగ్రహాలు శనివారం కనిపించకపోవడంతో స్థానికులు వెతికే ప్రయత్నం చేపట్టారు. ఈ విగ్రహాలు చవల నాగేశ్వరరావు ఇంటి వద్ద ఉండటాన్ని గుర్తించామని గ్రామ పెద్దలు చాకిరి సోమరాజు, చాకిరి పెద సత్యానారాయణ, చాకిరి చిన సత్యానారాయణ, ఆచంట శ్రీనివాస్ తెలిపారు. దీనిపై పోలీస్‌లకు సమాచారం అందించామన్నారు. విగ్రహాలను తొలగించిన చవల నాగేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలంటూ ముత్యాలమ్మ ఆలయం వద్ద గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఇటీవల శిలాఫలకంపై పేర్లు విషయంలో తలెత్తిన వివాదంపై ఆంజనేయస్వామి చిన్న విగ్రహాన్ని ధ్వంసం చేసి అరెస్టయిన నాగేశ్వరరావు తిరిగి ముత్యాలమ్మ విగ్రహాలను తొలగించి తన ఇంటి వద్ద పెట్టుకున్నాడంటూ గ్రామ పెద్దలు ఆరోపించారు. గుడిలో విగ్రహాలను తిరిగి ప్రతిష్ఠించాలంటే రూ.2 లక్షల వరకు ఖర్చు అవుతుందని, శాస్త్రోక్తంగా విగ్రహాల ప్రతిష్ట జరపాల్సి ఉటుందని గ్రామ పెద్దలు తెలిపారు.

పారిజాతగిరిలో పూజలు


శ్రీవెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం : గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారిని సుందరంగా అలంకరించి, నిత్యకైంకర్యాలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఈవో మానికల రాంబాబు తెలిపారు. 10వ తరగతి పరీక్షా ఫలితాలు వెలువడటంతో విద్యార్థులు మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు బుట్టాయగూడెంకు చెందిన గద్దే మురళీకృష్ణ, వీర వెంకట సత్యనారాయణ కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ, ముత్యాల హేమంత్, కమల ప్రియాంక దంపతులు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమాల్లో అభివృద్ధి కమిటీ సభ్యులు పి.జగపతిరాజు, రెడ్డి రంగప్రసాద్, అబ్బిన దత్తాత్రేయ, వాసవీ సాయి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించిన మహనీయుడు


అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సభలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్

టి.నరసాపురం : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఏ ఒక్క కులానికో, మతానికి చెందిన వాడు కాదని అందరివాడని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. టి.నరసాపురం ప్రధాన సెంటర్లో శనివారం రాత్రి అంబేడ్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా దేశ పౌరులందరికీ రాజ్యాంగ ఫలాలను అందించిన వ్యక్తి అంబేడ్కర్ అని కొనియాడారు. గతంలో ఓటు హక్కు కొందరికే ఉండేదని ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించిన ఘనత ఆయనదేనన్నారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ఉండి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో పోలీసులు దళితులను చిన్నచూపు చూస్తున్నారని తన దృష్టికి వచ్చిందని అలాంటి వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. దళితవాడలకు శ్మశానాలు లేని వాడలు ఉంటే తనను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు కాకర్ల సత్యం, సంతోష్ కుమార్, అంబేడ్కర్ కమిటీ సభ్యులు మేడంకి సర్వేశ్వరరావు, చిన్నం అర్జున్ రావు, చిన్నం ప్రసాద్, బత్తుల నాగేంద్ర, శీలం ఇమ్మానుయేల్, సుధీర్, అశోక్, శామ్యూల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం : వివాహిత ఫిర్యాదు మేరకు అతని భర్తపై వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.సాగర్‌బాబు తెలిపారు. వివరాల ప్రకారం చల్లవారిగూడెం గ్రామానికి చెందిన సత్తెనపల్లి ప్రసాద్‌తో జయచంద్రకు 8 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. అయితే ఇటీవల ప్రసాద్ చెడు వ్యసనాలకు లోనై వేరే మహిళలతో వివాహేతర సంబంధం పెట్టుకుని అదనపు కట్నం తీసుకురమ్మని తనని వేధిస్తున్నాడని, ఇందుకు అత్తమామలు, ఆమె బావలు, తోటికోడళ్లు సహకరిస్తున్నారని జయచంద్ర పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై గతంలో పెద్దలు కూడా నచ్చజెప్పారని, అయినా తన భర్త, అతని కుటుంబ సభ్యుల ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదని, మూడు నెలల క్రితం అందరూ కలిసి తనను కొట్టి ఇంటి నుంచి పంపించి వేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

విగ్రహం దొంగతనంపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం : అమ్మవారి విగ్రహం చోరీపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.సాగర్‌బాబు తెలిపారు. వివరాల ప్రకారం తాడువాయి పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో చిన్న గ్రామ దేవత గుడి తాళాన్ని చవల నాగేశ్వరరావు అనే వ్యక్తి గునపంతో పగులగొట్టి గుడిలో ఉన్న చిన్న అమ్మవారి రాతి విగ్రహాన్ని శనివారం దొంగిలిస్తుండగా గ్రామస్తులు అతన్ని పట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. గ్రామస్తులు చాకిరి సోమరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గురుకుల విద్యార్థులదే హవా

జంగారెడ్డిగూడెం : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఏలూరు జిల్లా గురుకుల పాఠశాలలకు సంబంధించి జంగారెడ్డిగూడెం అంబేడ్కర్ గురుకుల పాఠశాల 96.4 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ పి.అరుణ తెలిపారు. 85 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 82 మంది ఉత్తీర్ణత సాధించారని, వీరిలో 66 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణి, 12 మంది ద్వితీయ శ్రేణి, నలుగురు తృతీయ శ్రేణి సాధించారని చెప్పారు.

మండలంలో 56.55 శాతం ఉత్తీర్ణత

మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు ఎంఈవో బి.రాముడు తెలిపారు. జంగారెడ్డిగూడెం గురుకుల పాఠశాలతో పాటు 11 జెడ్పీ హైస్కూల్‌కు సంబంధించి 801 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, వీరిలో 453 మంది 56.55 శాతంతో ఉత్తీర్ణత సాధించారన్నారు.

బుట్టాయగూడెంలో 56.57 శాతం ఉత్తీర్ణత

బుట్టాయగూడెం : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. బుట్టాయగూడెం మండల పరిధిలో సుమారు 17 పాఠశాలల పరిధిలో 684 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 387 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 56.57 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ టి.బాబూరావు తెలిపారు. జీలుగుమిల్లి మండలంలో 356 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 205 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 58 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ కె. శ్రీనివాసరావు తెలిపారు. కేఆర్‌పురం ఐటీడీఏ యాజమాన్యంలోని గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల పరిధిలో 796 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా వీరిలో 395 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఏఎంఓ శిరమయ్య తెలిపారు.

చింతలపూడిలో 58 శాతం ఉత్తీర్ణత

చింతలపూడి : పదవ తరగతి పరీక్షల్లో మండలంలో 58 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో జి.రామారావు తెలిపారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 796 మంది పరీక్షలకు హాజరుకాగా 460 మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు.

వేలేరుపాడులో 55 శాతం ఉత్తీర్ణత

వేలేరుపాడు : పదో తరగతి ఫలితాల్లో వేలేరుపాడు మండలం విద్యార్థులు 55 శాతం ఉత్తీర్ణత సాధించారు. పరీక్షలకు 157 మంది హాజరుకాగా 86 మంది ఉత్తీర్ణులయ్యారు. వేలేరుపాడు హైస్కూల్, శివకాశీపురం గిరిజన బాలికల ఆశ్రమపాఠశాల, కొయిదా బాలుర ఆశ్రమ పాఠశాల, భూదేవిపేట కస్తూర్బాగాంధీ పాఠశాలల్లో 55 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

కామవరపుకోటలో 64 శాతం ఉత్తీర్ణత

కామవరపుకోట : మండలంలో ఏడు ప్రభుత్వ, ఏడు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 803 మంది పరీక్షలకు హాజరుకాగా 513 మంది ఉత్తీర్ణులయ్యారు. 64 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో డి.సుబ్బారావు తెలిపారు.

టి.నరసాపురంలో 55 శాతం ఉత్తీర్ణత

టి.నరసాపురం : పదో తరగతి ఫలితాల్లో మండలంలో 469 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా 258 మంది ఉత్తీర్ణత సాధించారని, మండలంలో 55 శాతం ఉత్తీర్ణత నమోదైందని ఎంఈవో టి రామ్మూర్తి తెలిపారు. అప్పలరాజుగూడెం గురుకుల పాఠశాల విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు.

కుక్కునూరులో 46 శాతం ఉత్తీర్ణత

కుకునూరు : మండలంలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 46 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్‌చార్జి ఎంఈవో తెల్లం బాబూరావు తెలిపారు.

పోలవరంలో 52 శాతం ఉత్తీర్ణత

పోలవరం రూరల్ : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో 52 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 357 మంది పరీక్షలకు హాజరుకాగా 184 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ ఎస్.స్వరూప్ తెలిపారు.

ద్వారకాతిరుమలలో 57 శాతం ఉత్తీర్ణత

ద్వారకాతిరుమల : పదవతరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 57 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈఓ అన్నమ్మ తెలిపారు. అందులో భాగంగా 8 ప్రభుత్వ పాఠశాలకు చెందిన 390 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 224 మంది ఉత్తీర్ణులైనట్టు చెప్పారు. గుణ్ణంపల్లి ఒరియంటల్ పాఠశాల 79.31 శాతం, జి.కొత్తపల్లి ఒరియంటల్ పాఠశాల 82.86 శాతం, తిరుమలంపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల 51.11 శాతం, తిమ్మాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల 57.14 శాతం, రామసింగవరం జెడ్పీ ఉన్నత పాఠశాల 34 శాతం, రామన్నగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల 36.67 శాతం, పంగిడిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల 37.35 శాతం, మారంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల 57.14 శాతం, అలాగే ద్వారకాతిరుమలలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల 82.22 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈఓ తెలిపారు.

కొయ్యలగూడెంలో..

కొయ్యలగూడెం: పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండల వ్యాప్తంగా 2022–23 విద్యా సంవత్సరానికి సంబంధించి 756 మంది హాజరు కాగా 433 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ జలగం సురేష్ బాబు పేర్కొన్నారు. 400 మంది బాలికలు పరీక్షలకు హాజరు కాగా 261 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు. బాలుర భాగంలో 356 మంది హాజరు కాగా 172 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా తొమ్మిది హైస్కూల్స్ గాను 68.75 శాతంతో బోడిగూడెం, 58.54శాతం వేదాంతపురం, రాజవరం రెండు హైస్కూల్స్, 55.84శాతం బయ్యన్నగూడెం, 55.10శాతంతో పరింపూడి బాలికల హైస్కూల్, 50.54శాతం కన్నాపురం , 40శాతం పొంగుటూరు హైస్కూల్, 39.47 శాతంతో గవరవరం, 16.36 శాతంతో కొయ్యలగూడెం బాలుర హైస్కూల్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.